జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

ఉట్నూర్, అక్టోబర్ 24 : క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఉట్నూర్ సబ్‌కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆకాంక్షించారు. ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెం పోటీని గురువారం ప్రారంభించారు. కేబీ కాంప్లెక్స్ నుంచి వినాయక్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ మొగిలి, ఎస్ఐ మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ ఉపాధ్యాయుడికి ఎక్సలెన్స్ అవార్డు

అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు తరుడే వసంత్

నార్నూర్, అక్టోబర్ 24 : నార్నూర్‌కు చెందిన తరుడే వసంత్ ఉట్నూర్ మండలం పెర్కగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహి స్తున్నాడు. అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బీర్లా ప్లానిటరియంలో శారద ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిని ధులు డాక్టర్ కమలా మనోహర్, పట్నం సురేంద్రస్వామి ఉపాధ్యాయుడికి ఎక్సలెన్స్ అవార్డును అందించి శాలువాతో సత్కారించారు.

గుడుంబా తయారీదారులకు జరిమానా

బోథ్/ఇచ్చోడ, అక్టోబర్ 24 : బోథ్ మండలం నిగిని గ్రామానికి చెందిన జాదవ్ అనుషబాయి పలుమార్లు గుడుంబా తయారు చేస్తూ పట్టుబడడంతో గురువారం తహసీల్దార్ సుభాష్ చందర్ రూ.50 వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని జల్దా గ్రామానికి చెందిన జాదవ్ భీంలాల్‌కు సైతం తహసీల్దార్ రూ.50 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. సదరు వ్యక్తులు గురువారం చలాన్ రూపంలో రూ.50 వేల చొప్పున చెల్లించినట్లు ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు.

పులి సంచారంతో అప్రమత్తంగా ఉండాలి

బోథ్, అక్టోబర్ 24 : చింతల్‌బోరి ప్రాంత గ్రామాల ప్రజలు పులి సంచారం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. గురువారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహార్ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు కాంబ్లే భీంరావ్ శాలువాతో సన్మానించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఒంటరిగా ఎవరు కూడా బయటకు వెళ్లొద్దన్నారు. పొలం పనులకు వెళ్తే ఇద్దరు ముగ్గురు వెళ్లి పనులు ముగించుకొని రావాలన్నారు. కార్యక్రమంలో మారుతి, సూరజ్, రాధేశ్యాం, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

చట్టాలకు లోబడి పని చేయాలి

ఉట్నూర్, అక్టోబర్ 24 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ చట్టాలకు లోబడి అధికారులు పని చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మాకి రామారావ్ కోరారు. గురువారం ఉట్నూర్‌లోని తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ అమృత్‌లాల్, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓమేశ్, రమేశ్, శంభు, దేవురావ్, భీంరావ్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ విరాళం

బోథ్, అక్టోబర్ 24 : ధన్నూర్(బీ) ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు సురేశ్ వైద్య రూ.20 వేల విలువ గల ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల శంకర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు చోప్టె, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, సదాశివ్ రెడ్డి, వీడీసీ చైర్మన్ ఇంద్రా రెడ్డి, డాక్టర్ గంగారాం, అడెల్లు, రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రకులాల లబ్ధి కోసమే జీవో నంబర్ 29

దస్తురాబాద్(కడెం), అక్టోబర్ 24 : ప్రభుత్వాలు జీవో నంబర్ 29 తీసుకురావడం అనేది అగ్రకులాల లబ్ధి కోసమే అని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. గురువారం కడెంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీవో నంబర్ 29 పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రమేశ్, గంగాధర్, వెంకటేశ్, గంగారాం పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బోథ్, అక్టోబర్ 24 : పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బోథ్‌లో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 84 మంది రక్తదానం చేశారు. యువకులకు సీఐ రమేశ్, ఎస్ఐ పండ్ల రసం అందజేశారు.

సీపీఎస్ అంతానికి ఓటే ఆయుధం

కుంటాల, అక్టోబర్ 24 : ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్న కంట్రిబ్యూటరీ పింఛన్ విధానం అంతం చేయడానికి ఓటునే ఆయుధంగా మలుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు పిలుపునిచ్చారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులచే ఓటు నమోదు చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, నాయకులు ఎల్లన్న, ఉమేశ్, మురళి పాల్గొన్నారు.

కుంకుమార్చన పూజలు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 24 : ముత్నూర్ గ్రామంలోని గుట్టపై కొలువుదీరిన దుర్గాదేవి ఆలయ ఆవరణలో గురువారం మహిళలు హోమం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దేవికి నవధాన్యాలతో పూజలు చేసి దర్శించుకున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

సోన్, అక్టోబర్ 24 : ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓటరుగా అందరూ నమోదు చేసుకోవాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు అన్నారు. 2025 మార్చి నెలలో జరగనున్న ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల సందర్భంగా గురువారం నిర్మల్‌లోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలికల కళాశాల, పాఠశాలలను సందర్శించారు. ఫాం నంబర్ 19 గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా అర్బన్ అధ్యక్షుడు గజ్జారాం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మునీందర్‌రాజు, అర్బన్ ప్రధాన కార్యదర్శి స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Branch: Bhainsa had agreed to accord Loan to **Thakur Chansing Gangasingh** S/o Thakur Ganga singh, Age 32 yrs, Occ:Business, R/o H.No.1-104/1, Mahalaxmi Gally, Mudhole (V&M), Nirmal (Dist) by mortgage of the schedule referred property of Thakur Ganga Singh S/o Thakur Madhan Singh. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The C.T Roofed House bearing H.No. 1-104 **admeasuring 1767.12 Sq.fts equal to 196.34 Sq.Yds or say 164.16 Sq.Mtrs out of which Plinth area 678.37 Sq.fts** situated in Mudhole Village, Mudhole Mandal, Nirmal District within the limits of Gram Panchayat Mudhole, under the jurisdiction of Registration Sub Dist: Bhainsa, Registration District Adilabad **Boundary as East :** Lane and House of Ahmed Khan and Open place of Ajam Baig **West :** Road **North :** Way **South :** House of Linganna and others

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

నేరడిగొండ: కేటీఆర్, ఎమ్మెల్యేకు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

దస్తురాబాద్: పోరుబాట సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్: కేటీఆర్ పోరుబాట సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేటీఆర్‌కు ఘన స్వాగతం

ఇచ్చోడ: కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ముక్రా(కే) గ్రామస్తులు

సభాస్థలిలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు

ఇచ్చోడ, అక్టోబర్ 24 : ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన పోరుబాట సభకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు మండలంలోని ముక్రా(కే) గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముక్రా(కే) రోడ్డు వద్ద హారతి ఇచ్చి శాలువాతో సన్మానించారు. ముక్రా(కే) గ్రామస్తులు ప్రభుత్వంపై రైతు రుణమాఫీ కోసం సెల్ఫీ ఉద్యమం, ఆరు గ్యారెంటీల అమలు కోసం పోస్ట్‌కార్డుల ఉద్యమం చేస్తున్నారని, కాంగ్రెస్ మోసంపై ప్రజలు ఏవిధంగా ఆగ్రహానికి లోనవుతున్నారో ముక్రా(కే) వాసుల చైతన్యమే నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మీనాక్షి, సుభాష్, తిరుపతి, మాధవ్, అశోక్, మారుతి, అర్చన పాల్గొన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, అక్టోబర్ 24 : ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన పోరుబాట సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్తుండడంతో నేరడిగొండలోని రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కేటీఆర్‌కు పూలమాల వేసి స్వాగతించారు. పటాకులు కాల్చి సందడి చేశారు. తలమడుగు మండల బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌కు గొర్రె పిల్లను అందించారు. దీంతో పార్టీ శ్రేణులు కేటీఆర్‌తో కలిసి ఆదిలాబాద్‌కు బయలు దేరి వెళ్లారు.

అభిమానం .. అనిర్వచనీయంగా..

భీంపూర్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదిలాబాద్ సహా ప్రాంగణం చేరుకుని కారు దిగిన తర్వాత అభిమానులు కరచాలనం చేసేందుకు ఆరాటపడ్డారు. ఎవరిదో చేతి గోరు తగలడం, పక్కనే ఉన్న ఒక కర్ర గుంజ కాస్త తగలడంతో కేటీఆర్ చేతికి చిన్నగా గాయమైనట్లయింది. వేదికపై ఉన్న కేటీఆర్‌కు లోషన్ వేశాడు. అప్పు పక్కన ఉన్న మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, జాదవ్ అనిల్‌లు విచారంగా చూస్తూ కనిపించారు. అలాగే కేటీఆర్ వెళ్లేటపుడు కూడా వందల సంఖ్యలో యువకులు కరచాలనం చేసేందుకు చేతులు చాచారు.

కేటీఆర్ పోరుబాట సభకు తరలిన నాయకులు

ఖానాపూర్, అక్టోబర్ 24: ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన పోరుబాట సభకు ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరు కానున్న నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో వాహనాల్లో వెళ్లారు. ఇక్కడ నాయకులు రాజగంగన్న, గౌరికర్ రాజు, రామునాయక్, శ్రీనివాస్, ప్రదీప్, దివాకర్, మురళి, మనోజ్, వాల్‌సింగ్ ఉన్నారు.

దస్తురాబాద్, అక్టోబర్ 24 : ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోరుబాట సభకు మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్‌తో కలిసి నాయకులు భూక్యా రాజు నాయక్, దాసరి సుధాకర్, దుర్గం శంకర్, బొమ్మెన గోపి, ఎండపెల్లి గంగన్న, మహేశ్ వెళ్లారు.

భీంపూర్, అక్టోబర్ 24: ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన పోరుబాట సభకు భీంపూర్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల నుంచి వేలాది మంది రైతులు తరలివెళ్లారు. రైతు భరోసా రాక, రుణమాఫీ జరగక అయోమయంలో ఉన్న రైతులంతా వెళ్లారు.

గులాబీవనం ఆదిలాబాద్..

భీంపూర్/ఎదులాపురం, అక్టోబర్ 24 : ఆదిలాబాద్ పట్టణం గురువారం గులాబీవనంగా కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా సభకు తరలివచ్చి కేటీఆర్ స్పీచ్‌ను శ్రద్ధగా విన్నారు. సభ అయిపోయేంత వరకు ఒక్కరూ కూడా కదలలేదు. కేటీఆర్ కాన్వాయ్ సభా ప్రాంగణంలోకి చేరుకోగానే జై తెలంగాణ నినాదాలతో ప్రతిధ్వనించింది. అందరూ రోడ్డుపైకి వచ్చి కేటీఆర్‌ను కలిసేందుకు పోటీ పడ్డారు. దీనితో పోలీసులు పరిస్థితి చక్కదిద్దారు. సభలో రైతులు, మహిళలు, ఆదివాసులు సహా అన్నివర్గాల ప్రజలు కనిపించారు. అసలు సిసలు స్థానిక ఆదిలాబాద్ మాండలిక పదాలు ఉపయోగిస్తూ కేటీఆర్ మాట్లాడిన తీరు ఆకట్టుకున్నది. పట్టణంలో ఏ రూట్‌లో చూసినా ఆశేషజనం ప్రాంగణానికి వస్తూ కనిపించారు. సభలో వక్తలు సహా కేటీఆర్ ఉపన్యాసాలు అయ్యే వరకు పిన్‌డ్రాప్ సైలెన్స్ అలుముకున్నది. మధ్యమధ్యలో కరతాళ ధ్వనులు ప్రతిధ్వనించాయి.

కేటీఆర్‌తో సెల్ఫీలకు ఎగబడ్డ జనం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 24 : ఆదిలాబాద్ పర్యటను ముగించుకుని గురువారం సాయంత్రం నిర్మల్‌లోని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ ఇంటికి మాజీ మంత్రి కేటీఆర్ చేరుకున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చారు.ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతనం ఆయనతో సెల్ఫీలు దిగేందుకు కార్యకర్తలు ఎగబడ్డారు.

మస్తు తిప్పల పడుతున్నం

గీ కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి రైతుబంధు రాలే. రుణమాఫీ కాలే. మస్తు తిప్పల పడుతున్నం. కేటీఆర్ సార్ నిరసన సభకు మస్తుమంది రైతులం వచ్చినం. ఆయన మాటలు మాకు మంచిగనిపించినయి. గుజరాత్‌లో ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా పత్తికి క్వింటాలు రూ. 8 వేలు ఇవ్వాలని కేటీఆర్ డిమాండు చేసిండు. మా అందరి డిమాండ్ కూడా గదే.

- ఎస్‌కే రహూఫ్, రైతు, అర్లి(టి), భీంపూర్ మండలం

రైతుపై కక్షగట్టినట్లే చేస్తున్నరు

అంతర్గాం నుంచి (40 కిలోమీటర్లు) 100 మంది రైతులతో కలిసి నేను కూడా కేటీఆర్ సభకు వచ్చిన. ఎటు చూసినా రైతులే కనిపించిన్రు. కాంగ్రెస్ సర్కారు వచ్చేడేమోగాని మాకు చుక్కలు చూపిస్తున్నరు. రైతుపై కక్షగట్టినట్లే చేస్తున్నరు. సభలో కేటీఆర్ సార్ మాట్లాడిన తీరు నచ్చింది. మా బాధల గురించి గొప్పగా చెప్పిన్రు.

- బక్కి విశాల్ ,యువరైతు, అంతర్గాం,భీంపూర్ మండలం

జోరుగా చేరికలు

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు, అక్టోబర్ 24 : నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో గురువారం తలమడుగ మండలంలోని భరంపూర్ మాజీ ఎంపీటీసీ టీన్ శాస్త్రితోపాటు మరికొందరు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 24 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా తమ ఓటు హక్కును మరలా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చన్నారు. తహసీల్, ఆర్డీవో కార్యాలయాల్లో దరఖాస్తు ఫారం నింపి అర్హత పత్రాలు జతచేసి అందజేయాలన్నారు. తమ పేరును నమోదు చేసుకోవడానికి నవంబర్ 6న గడువు ముగిస్తుందన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, డీఆర్వో భుజంగరావు, డీఈవో రవీందర్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు: కలెక్టర్

పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రసిద్ధ దేవాలయాలు, చరిత్రక కట్టడాలు, పర్యాటకరంగ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాసర సరస్వతీ దేవి, అడెల్లి పోచమ్మ, సదర్‌మాట్ బ్యారేజీ, స్వర్ణ, కడెం, గడ్డెన్న వాగు ప్రాజెక్టులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతాలకు విస్తృతంగా ప్రచారం కల్పించడం కోసం ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమ సాధనాలను ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పర్యాటక శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ రాజు, బాసర ఆలయ ఈవో విజయరామారావు, ఈడీఎం నదీం పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనంద్ రావు పటేల్ ప్రమాణ స్వీకారం

భైంసా, అక్టోబర్ 24 : భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్‌గా ఎండీ ఫారూఖ్ అహ్మద్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు డైరెక్టర్లు రామేశ్వర్, నడిమిశెట్టి భూమన్న, షేక్ మౌలా మియ్యా, తోట రాము, రాథోడ్ రాంనాథ్, జాదవ్ సురేఖ, దేవీదాస్, వడ్ల కిష్టన్న, మాధవరావు, సుధాకర్, కుంటోల్ల విఠల్, కదం దత్తారాం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి పూర్య, నాయకులు రాజన్న, రాజేశ్వర్, ఖాలీద్, హైమద్, నాయకులు పాల్గొన్నారు.

కూలీ డబ్బుల కోసం గొడవ.. ఒకరి మృతి

నేరడిగొండ, అక్టోబర్ 24 : కూలీ డబ్బుల కోసం ఇద్దరు వ్యక్తుల గొడవలో ఒకరు మృతి చెందిన ఘటన నేరడిగొండలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గుండేటి శేఖర్ (34), ఇదే గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్ మేస్త్రీ పని చేయడంతో ఆయన వద్దకు కొంత కాలంగా కూలీ పనులకు వెళ్తున్నాడు. కూలీ డబ్బులను ప్రతి శనివారం వెంకటేశ్, శేఖర్‌కు చెల్లించేవాడు. అయితే గత శనివారం రావాల్సిన డబ్బులు శేఖర్‌కు వెంకటేశ్ ఇవ్వలేదు. ప్రతి రోజూ డబ్బులు అడుగుతున్న ఇవ్వడం లేదు. గురువార ఉదయం జై హనుమాన్ స్వీట్‌హోం వద్ద వెంకటేశ్ టీ తాగుతుండగా, శేఖర్ తనకు రావాల్సిన డబ్బుల గురించి అడిగాడు. శేఖర్ మెడలోని తాడును లాగడంతో కిందపడిపోయాడు. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో బోథ్ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తమ్ముడు నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 24: నాణ్యతతో కూడిన కల్తీ లేని ఆహార పదార్థలను విని యోగదారులకు అందించాలని నిర్మల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం ఖానాపూర్‌లోని పలు హోటళ్లు, దుకాణాలలో తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన రూ. 9వేల విలువగల నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. ఓ రెస్టారెంట్‌లో తనిఖీ నిర్వహించి ఆహార పదార్థాలను సేకరించి నాణ్యత ప్రమాణాల కొరకు ల్యాబ్‌కు పంపించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకపోవడంతో వారం రోజుల్లో లైసెన్స్ తీసుకోవాలని నోటీసు అందించడం జరిగిందన్నారు. హోటల్, రెస్టారెంట్ యాజమానులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ. 5లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.

బీసీ కమిషన్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఎదులాపురం, అక్టోబర్ 24 : ఈ నెల 28వ తేదీన బీసీ కమిషన్ ఆదిలాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో గురువారం కలెక్టర్ రాజర్షి షా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్డీఓ వినోద్ కుమార్, డీబీసీడీవో రాజలింగు, డీఎంహెచ్‌వో కృష్ణా, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీఎల్పీవో, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్ సైన్యం సభ్యులు

ఇచ్చోడ, అక్టోబర్ 24 : ఇచ్చోడ మండలం జల్దా గ్రామానికి చెందిన అల్లెపు సంధ్య-రాములు దంపతుల కుమార్తె అల్లెపు రామకుమారి(12) బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ నిజామాబాద్‌లో చికిత్స పొందుతుంది. గురువారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన 'ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు' అనే కథనానికి దాతలు స్పందించారు. రామకుమారి చదువుతున్న విద్యాలయం కరస్పాండెంట్ శ్యాం, విద్యార్థులు రూ.లక్ష విరాళం పొగుచేశారు. అలాగే శ్రీనివాస్ సైన్యం రూ.50 వేలు, ఫోన్ పే ద్వారా రూ.60 వేలు యువ సేన సభ్యుల ద్వారా రూ.4500 మొత్తం రూ.2,14,500 విరాళాలు వచ్చాయని బాధిత కుటుంబీకులు తెలిపారు. చికిత్సకు రూ.4 లక్షలు కావాలని, మరికొందరు ముందుకు వస్తే చికిత్స పూర్తవుతుందని కుటుంబీకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా 'నమస్తే తెలంగాణ' పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

దిలావర్‌పూర్, అక్టోబర్ 24 : క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని మండల విద్యాధికారి కస్తూరి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-17 బాలికల వాలీబాల్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన క్రీడకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఆదిలాబాద్ జట్టు విన్నర్‌గా, మంచిర్యాల జట్టు టీం రన్నర్‌గా నిలిచారు. అనంతరం అక్కడే జోన్ స్థాయి జట్టు సెలక్షన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్‌గౌడ్, పేట కార్యదర్శి భోజన్న, రమణరావు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపేయాలి

పెంబి, అక్టోబర్ 24 : ఇటిక్యాల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానిక ప్రజలు గురువారం నిరసన తెలిపారు. వాటర్ ప్లాంట్ నిర్మాణం వల్ల వాతావారణంలో కాలుష్యం ఏర్పడి ప్రజలకు నష్టం కలిగే ప్రమాదము ఉందని వాటర్ ప్లాంట్ యజమాని వద్ద వాపోయారు. ఇక్కడ వాటర్ ప్లాంట్ నిర్మించవద్దని యజమానిని కోరారు. నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు చేపడితే ఉరుకునేదిలేదని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఏల్లయ్య, మద్దెల మహేందర్, షబ్బీర్ పాల్గొన్నారు.

నగల దుకాణంలో చోరీ

కుభీర్, అక్టోబర్ 24 : కుభీర్‌లోని బచ్చు ఆకాశ్ నగల దుకాణంలో గురువారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. షటర్ తాళాలు పగలగొట్టి దొంగలు 5 కిలోల వెండి, రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.45వేల నగదును ఎత్తుకెళ్లినట్లు యజమాని బచ్చు రమేశ్ తెలిపారు. భైంసా రూరల్ సీఐ, ఎస్ఐ రవీందర్‌తో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు